APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 28-03-2025 | సంపుటి : 15 | సంచిక : 243 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



**విలేకరులు కావలెను!**
ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.
- నీలగిరివార్త న్యూస్ నెట్‌వర్క్



**మృతదేహాల గుర్తించటానికి క్యాడవర్‌డాగ్స్**
2లో

# రేవంత్‌రెడ్డికి ఫ్రస్టేషన్ తగ్గలే

- సీఎం అయినా కూల్ కావడం లేదు
- పాలన అంటే పంచ్ డైలాగ్‌లు కాదు
- అసెంబ్లీలో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- శాశ్వతంగా రాజకీయాలు వదిలేస్తానని సవాల్
- ఆసక్తికరంగా చివరిరోజు శాసనసభ సెషన్



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
చివరి రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. అసెంబ్లీ సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్ అన్నట్లు మాటల యుద్ధం నడుస్తోంది. ప్రభుత్వం తనపై కక్ష కట్టి ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని సీఎం రేవంత్ రెడ్డి ఉగ్రరూపం చూపించారు. అనంతరం కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి ఫ్రస్టేషన్ ఎందుకో అర్థంకావడం లేదు అని ఆయన అన్నారు. ఆయన సీఎం సీటులో కూర్చుంటా అన్నాడు. కూర్చున్నా కూడా కూల్ కావడం లేదంటూ సెటైర్ వేశారు కేటీఆర్. ఎన్నికల ముందు రైతులకు రైతుబంధు ఇవ్వదంటూ ఎన్నికల కమిషన్ లేఖ రాసింది అప్పటి పీసీసీగా రేవంత్ రెడ్డినే అని ఆయనఅన్నారు. ఇప్పుడు మేము రైతు బంధు అపాం అని నిందలు వేస్తున్నామన్నారు. కావాలంటే ఆయన ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన లేఖ కాపీ నాదగ్గర ఉంది ప్రూఫ్ చూడండని అన్నారు. ప్రతిసారి రుణమాఫీ అంటారు. ఏ ఒక్క గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయితే నేను శాశ్వతంగా రాజకీయాలకు దూరంగా ఉంటా అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. కొండారెడ్డిపల్లి

మిగతా 2వ పేజీలో...

# లెక్కకు మించి!

## గత ఏడాది కాంగ్రెస్ సర్కారు ఖర్చు

- తెలంగాణ అప్పులపై కాగ్ షాకింగ్ రిపోర్ట్
- రూ. 1,11,477 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడి
- ఆమోదిత బడ్జెట్ కంటే అదనపు ఖర్చుగా స్పష్టం
- ఇన్‌కమ్ ట్యాక్స్ నుంచే 61.83శాతం రాబడి
- స్థానిక సంస్థల ద్వారా 11 శాతం పెరిగిన నిధులు






**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
గత ఆర్థిక సంవత్సరం ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు అయిందని అదనంగా రూ. 1,11,477 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చివరి రోజున (గురువారం) 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఫైనాన్స్ అకౌంట్స్, అప్రాప్రియేషన్ అకౌంట్స్ పై కాగ్ సమర్పించిన నివేదికను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. 2023-24 ముగిసే వరకు తెలంగాణ రాష్ట్ర రుణాల మొత్తం 4,03,664 కోట్లు అని వివిధ కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ. 2 లక్షల 20 వేల కోట్లు అని ఈ నివేదిక స్పష్టం చేసింది. 2022-24 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.53,144 కోట్ల అప్పు తీసుకున్నదని 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ.49,618 కోట్ల అప్పులు తెచ్చినట్లు తెలిపింది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఫ్ఆర్ బీఎస్ పరిధి పెరిగినట్లు తెలిపిన కాగ్ స్పష్టం చేసింది. 2023-24 లో తెలంగాణ రెవెన్యూ సర్ ప్లస్ రూ.779 కోట్లుగా పేర్కొంది. 2023-24 బడ్జెట్ అంచనా రూ. 2,77, 690 కోట్లు కాగా చేసిన వ్యయం రూ. 2,19,307 కోట్లు అని బడ్జెట్ అంచనాల్లో 79 శాతం వ్యయం అయిందని కాగ్ నివేదిక పేర్కొంది. జీఎస్డీపీ వ్యయం అంచనా 15 శాతం వచ్చిందని స్పష్టం చేసింది 2023-24 లో కేంద్రం నుంచి మొత్తం రూ. 9,934 కోట్లు గ్రాంట్లు వచ్చినట్లు తెలిపింది. రాష్ట్రానికి వచ్చిన రెవెన్యూ రాబడుల్లో 45 శాతం వేతనాలు, వడ్డీ చెల్లింపులు, పింఛన్లకే ఖర్చు అయినట్లు కాగ్ నివేదిక స్పష్టం చేసింది. రెవెన్యూ మిగులు రూ. 779 కోట్లు, రెవెన్యూ లోటు రూ.49,977 కోట్లు, జీఎస్డీపీలో రెవెన్యూ లోటు 3.33 శాతం అని తెలిపింది. వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ ద్వారా రూ.10,156 కోట్లు ప్రభుత్వం తీసుకున్నదని రూ. 35,425 కోట్లు ఓవర్ డ్రాఫ్ట్‌ను 145 రోజుల పాటు వాడుకుందని తెలిపింది. 2023-24 లో వడ్డీల చెల్లింపుల కోసం రూ 24,347 కోట్ల వ్యయం చేయగా, వేతనాలకు

మిగతా 2వ పేజీలో...



### సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ

- హెచ్‌సీయూసీ భూముల వేలాన్ని విరమించుకోవాలని సూచన

**హైదరాబాద్- నీలగిరివార్త :**
హెచ్‌సీయూ వద్ద ప్రభుత్వానికి దక్కిన 400 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ భూములను వేలం వేయొద్దని సూచించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూముల వేలాన్ని విరమించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు.

2లో



### పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

- వచ్చేనెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం

**నల్గొండ- నీలగిరివార్త :**
నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది.

2లో



### అవయవదానంతో ఎందరి జీవితాల్లో వెలుగులు : కేటీఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
అవయవదానంతో ఎందరో జీవితాలతో వెలుగు నింపవచ్చునని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. పిల్లలకు అవయవదానంపై చిన్ననాటి నుంచే అవగాహన కల్పించడంతోపాటు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తే రాబోయే కాలంలో మంచిఫలితాలు వస్తాయన్నారు. అవయవదా నానికి తాను సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

2లో

# దక్షిణాదిపై డీలిమిటేషన్ కుట్ర



- జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తి లేదు
- 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం
- 11 ఏళ్లయినా ఎపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
- కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానంలో సిఎం రేవంత్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడద న్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజక వర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్వి భజన చేయాలన్నారు. అన్ని పార్టీలతో సంప్రదింపుల తర్వాతనే లోక్‌సభ సీట్ల పునర్విభజన చేయాలని సీఎం పేర్కొన్నారు. పునర్విభజన పారదర్శకంగా జరగాలి. జనాభా నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని

మిగతా 2వ పేజీలో...



# జగన్ వల్ల పోలవరం ఆలస్యం

- నిర్వాసితులతో చంద్రబాబు సమావేశం
- ప్రాజెక్ట్ పనులపై ఏరియల్ సర్వే

**పోలవరం- నీలగిరివార్త :**
గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పోలవరం నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగిందని సిఎం చంద్రబాబు అన్నారు. 2019లో తిరిగి టిడిపి అధికారంలోకి వచ్చివుంటే ఈ పాటికి ప్రాజెక్ట్ పూర్తయ్యేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంకి ఏపీ సీఎం చంద్రబాబు చేరుకుని ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో 33సార్లు పోలవరం వచ్చి ప్రా-జెక్టు పూర్తి చేయడం, పునరావాస కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. కానీ, పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. నిర్వాసితులకు రూ. 10 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పింది.. టీడీపీ ప్రభుత్వం కొనసాగివుంటే 2020 కంతా పోలవరం ప్రాజెక్టు పూర్త-య్యేది.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం కూడా పెరిగింది.. పోలవరం కోసం తెలంగాణలో ఉన్న 7 మండలాలను ఏపీలో విలీనం

మిగతా 2వ పేజీలో...




### కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు

- ఎప్రిల్ 1 నుంచి ప్రారంభానికి ఆదేశాలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి 14 పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లో 13, వరంగల్ అర్బన్‌లో ఒక స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. 2020లో 14 కొత్త ఎక్సైజ్

మిగతా 2వ పేజీలో...

# కేంద్రం ట్యాక్సీ బిజినెస్!

- ఓలా, ఊబర్, ర్యాపిడోల గుత్తాధిపత్యానికి ఇక చెక్
- అద్దె వాహనాల రంగంలోకి కేంద్ర ప్రభుత్వం
- త్వరలోనే దేశీయంగా క్యాబ్ సర్వీసులకు శ్రీకారం
- వెల్లడించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్‌అయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం సహకార టాక్సీ ప్లాట్‌ఫారమ్ అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటులో ప్రకటించారు. ఈ సహకార టాక్సీ ప్లాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా

మిగతా 2వ పేజీలో...



# స్టాలిన్ బుట్టలో పడి కేంద్రంపై నిందలు

## డీలిమిటేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించిన బిజెపి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
అసెంబ్లీలో డీ లిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బిజెపి వ్యిరేకించింది. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్‌కు వీపు దురద పెట్టడానికి కారణం ఉంది.. వచ్చే కొద్ది రోజుల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి స్టాలిన్ డీ లిమిటేషన్ పై చర్చ పెట్టాడు.. కానీ మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ పని

మిగతా 2వ పేజీలో...



# విద్యార్థులకు శుభవార్త

**స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజుల దరఖాస్తు గడువు మరోసారి పొడిగింపు**

**హైదరాబాద్- నీలగిరివార్త :**




తెలంగాణలోని విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజుల దరఖాస్తు గడువు మరోసారి పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలో ప్రస్తుత విద్యాసంవత్సరానికి అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థుల బోధన ఫీజులు, ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మే 31 వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. వాస్తవానికి దరఖాస్తు ప్రక్రియ గడువు మార్చి 31తో ముగియనుంది. అయితే మరో మూడునెలలపాటు పొడిగించింది. ఇప్పటికే డిసెంబరు 31తో ముగియాల్సిన గడువును తర్వాత జనవరి 31 వరకు, ఆ తదుపరి మార్చి 31కి వరకు మరోసారి పొడిగించింది. తాజాగా మరోసారి అవకాశం కల్పించింది. కొన్ని ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశాలు ఆలస్యం కాగా, ఆయా ప్రవేశాల సమాచారం ప్రభుత్వానికి రావడంలో ఆలస్యమైంది. దీంతో అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారు. కొత్తగా కోర్సుల్లో చేరిన విద్యార్థులు దాదాపు 5 లక్షల మందికిపైగా ఉంటారని అంచనా. ఇప్పటికి 10 లక్షల వరకు దరఖాస్తులు అందాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మే 31 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2024-25 విద్యాసంవత్సరానికి 11,88,120 మంది విద్యార్థులకు గాను 10,34,074 మంది దరఖాస్తు చేశారు. ఎంబీబీఎస్, పీజీ మెడికల్ ప్రవేశాలు ఇంకా పూర్తికానందున విద్యార్థుల వివరాలను కాళోజీ వర్సిటీ ఎస్సీ సంక్షేమశాఖకు ఇవ్వలేదు. వివరాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు దరఖాస్తు చేయడానికి వీల్లేకుండా పోయింది. దీంతో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి మే 31 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయినవారు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా కళాశాలల యాజమాన్యాలు మే 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

# రాష్ట్రంలో లోపించిన శాంతిభద్రతలు

**న్యాయవ్యవస్థను కించపర్చేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు : పాడికౌశిక్‌రెడ్డి**

**హైదరాబాద్- నీలగిరివార్త :**



రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని, ఎప్పుడు ఎక్కడ ఏదోఒకటి జరుగుతుందని వీటిని అదుపు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం చెందిందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి  విమర్శించారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి న్యాయవ్యవస్థను అవమానించేలా మాట్లాడారని మండిపడ్డారు. శాసనసభ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారు. తనపై కోపం ఉంటే తన నియోజకవర్గ రైతులను వేధించొద్దన్నారని సూచించారు. కేసీఆర్ పాలనతో ప్రతి ఎకరాకు నీరు అందిందని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీని బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చిన్నచిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తలేరని వెల్లడించారు. తన ఇంటిపైన దాడి చేసిన వారిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. ఏడు నెలలైనా ఒక్కరి మీద కూడా యాక్షన్ తీసుకోకపోవడం బాధాకరమన్నారు. నిర్లక్ష్యం వహించిన పోలీసు ఉన్నతాధికారులను సస్పెండ్ చేయాలని కోరారు. హత్యామత్నం కేసు నమోదు చేసినా ఇంత వరకు అరెస్టు చేయలేదని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసేందుకు వెళ్తే తనపైనే కేసు పెడతా అని డీసీపీ బెదిరించారని చెప్పారు. సభలో తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతున్నదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. కాంగ్రెస్, బీజేపీ మైత్రీ బంధం సభ సాక్షిగా మరోసారి బయటపడిందని చెప్పారు. కేంద్రం అనుమతులతో కట్టిన ప్రాజెక్టులపై బీజేపీ సభ్యులు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడిన తీరు సిగ్గుచేటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మండిపడ్డారు. భట్టి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.



# మృతదేహాల గుర్తించటానికి టన్నెల్‌లోపలికి వెళ్లిన క్యాడవర్‌డాగ్స్

**మహబూబ్‌నగర్- నీలగిరివార్త :**

దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయక బృందాలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెలువడిన వ్యర్థ పదార్థాలను లోకో ట్రైన్ ద్వారా తరలించడంతో పాటు, అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక సిబ్బందికి అవసరమైన ఆహారం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు టన్నెల్‌లోకి పంపినట్లు శివశంకర్ వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్‌డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి,   తదితరులు పాల్గొన్నారు.

# స్టాలిన్ బుట్టలో పడి కేంద్రంపై నిందలు

మొదటిపేజీ తరువాయి..

చేయడం మానేసి స్టాలిన్ వీపు గోకడానికి వెళ్ళారు.. డీ లిమిటేషన్ ఎవరికీ తెలియకుండా ఏమైనా చాటుగా చేస్తారా? డీ లిమిటేషన్ వల్ల ఏదో నష్టం జరగబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు.. వారి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని పక్కదారి పట్టించేందుకు మోడీపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు.. బీజేపీకి దేశంలోని అన్ని ప్రాంతాలు సమానమే.. అన్ని ప్రాంతాల్లో ప్రజలు మాకు సమానమే.. ఎక్కడా కూడా ఎలాంటి నష్టం ఉండబోదని కేంద్ర మంత్రులు బహిరంగంగా చెబుతున్నారు.. జిల్లాలను విభజించిన విషయం బీఆర్ఎస్ మరిచి పోయిందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. మిగతా బీజేపీ ఎమ్మెల్యేలు సైతం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ

- **హెచ్‌సీయూసీ భూముల వేలాన్ని విరమించుకోవాలని సూచన**

**హైదరాబాద్- నీలగిరివార్త :**



హెచ్‌సీయూ వద్ద ప్రభుత్వానికి దక్కిన 400 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ భూములను వేలం వేయొద్దని సూచించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూముల వేలాన్ని విరమించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వం భూమి అని దీనికి హెచ్‌సీయూకి సంబంధం లేదని మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ భూమిలో ఎలాంటి బఫెలో లేక్, పికాక్ లేక్ లాంటివి లేవని స్పష్టం చేశారు. రాతి నిర్మాణాలు, పుట్టగొడుగు ఆకారపు అపురూపమైన రాయిని గ్రీన్ జోన్‌గా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బడ్జెట్ డిస్కషన్ సందర్భంగా ఈ గచ్చిబౌలిలో వివాదాస్పద భూమిపై మాట్లాడారు. అక్కడ ఐటీ, ఇతర పరిశ్రమలు వచ్చేలా చేస్తున్నామని తెలిపారు. అక్కడ రిజర్వ్? ఫారెస్ట్ లేదని జింకలు, పులులు, సింహాలు లేవని తెలిపారు. కానీ అక్కడ కొన్ని గుంట నక్కలు చేరి ఇలా ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దానిని డెవలప్‌మెంట్‌కు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. గుట్టుగా ఎవరికీ కట్టబెట్టలేదని ఓపెన్ ఆక్షన్ ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. యూనివర్సిటీ పిల్లలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి సంబంధించి విషయాల్లో భూసేకరణ చేస్తే అడ్డంకులు సృష్టించొద్దని సూచించారు.

# పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

- **వచ్చేనెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం**

**నల్గొండ- నీలగిరివార్త :**



నకిరేకల్  టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశా రు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.

# దక్షిణాదిపై డీలిమిటేషన్ కుట్ర

మొదటిపేజీ తరువాయి..



అన్నారు.. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపది కన నియోజకవర్గాల పునర్విభజన చేయా లనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం చెడిపోతుందని ఆనాడు ఇందిరా గాంధీ భావించారు. అందుకే చట్టాన్ని సవరించి పునర్విభజన చేశారు. ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ చర్చకు రావడంతో దక్షిణాదిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సిఎం రేవంత్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11  ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, కెకెల ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నిజానికి డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు- చేశామని వివరించారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించ బోమని తీర్మానం చేశామని, జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను దివంగత ప్రధాని వాజ్‌పేయి కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని, జనాభా నియంత్రణపై కేంద్ర ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలుపాటించాయని, ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి.  ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయి కూడా వ్యతిరేకించారు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# కేంద్రం ట్యాక్సీ బిజినెస్!

మొదటిపేజీ తరువాయి..

రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు- సర్వీస్ ప్రొవైడ్లన ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ఫ్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ- మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు దీని వల్ల మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలనే ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడించటం ప్రైవేటు- బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే ఢిల్లీలో స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా ఢిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చారు. ఇదే తరహా చర్యలు కేరళ రాష్ట్రంలోనూ కనిపించాయి. అయితే ఇవి పెద్ద కార్పొరేట్లను ఎదుర్కొని నిలబటంలో సఫలం కాలేకపోయాయి. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టు-కుని నిలబడుతుందా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం. అయితే బెంగళూరు కేంద్రంగా స్టార్ట్ అయిన ఓఎన్డీసీ ఫ్లాట్ ఫారమ్ నమ్మ యాత్రి మాత్రం కొచ్చి, కలకత్తా, మైసూరు, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించి ముందుకు సాగుతోంది.

# జగన్ వల్ల పోలవరం ఆలస్యం





మొదటిపేజీ తరువాయి..

చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత జగన్ పాలనలో డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది.. జగన్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల వందల కోట్ల ప్రజాధానం వృధా అయిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. అలాగే, గత ప్రభుత్వంలో పోలవరానికి వచ్చిన డబ్బులు దారి మళ్లించారు.. దాని వల్ల నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇక, ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చి అనేక ఇబ్బందులు పడ్డారు.. 2027నాటికి పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం.. పునరావాసం పూర్తయ్యాకనే.. ప్రాజెక్టు నీళ్లు వదిలి పెడతాం.. నిర్వాసితుల ఆదాయం పెరిగే మార్గాలను కూడా కల్పిస్తామన్నారు. నిర్వాసితులు ఇతరుల మాటలు విని మోసపోవద్దు అని సూచించారు. అన్ని డాక్యుమెంట్లు సరిగ్గా ఉంటేనే కేంద్రం పునరావాసం నిధులు ఇస్తుంది.. దళారులు, మధ్యవర్తులు, దొంగలు లేకుండా నిర్వాసితుల ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానికి దక్కుతుందని చంద్రబాబు వెల్లడించారు. పోలవరం వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని సైతం పరిశీలించారు. ఇక, ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు- చేసిన సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. గత కొన్నేళ్లగా ఎదురైన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబుకి పోలవరం నిర్వాసితులు వివరించారు. అయితే, వరదల సమయంలో ఇల్లు ఖాళీ చేసిన వారిని నాన్ రెసిడెంట్ గా చూపించి పరిహారం ఇవ్వలేదని  ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి పోలవరం నిర్వాసితులు తెలియజేశారు. గత ప్రభుత్వ హయంలో నిర్వాసితులను తెలంగాణలో కలపాలని రోడ్డెక్కినట్టు గుర్తు చేశారు. తమను ఈ ప్రభుతమైన అదుకోవాలని వారు కోరారు.



# అవయవదానంతో ఎందరి జీవితాల్లో వెలుగులు : కేటీఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

అవయవదానంతో ఎందరో జీవితాలతో వెలుగు నింపవచ్చునని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. పిల్లలకు అవయవదానంపై చిన్ననాటి నుంచే అవగాహన కల్పించడంతోపాటు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తే రాబోయే కాలంలో మంచిఫలితాలు వస్తాయన్నారు. అవయ వదా నానికి తాను సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.  శాసనసభలో అవయవదానం బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ శాసనసభలో ప్రవేశపెట్టారు. బిల్లుపై జరిగిన చర్చలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవయవ దానానికి తాను సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ప్రజాప్రతినిధులు అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. నియోజకవర్గాల్లోనూ అవయవదానంపై చైతన్యం తేవాలని చెప్పారు. ప్రజలకు అవయవదానంపై అవగాహన కల్పించాలని తెలిపారు. సభ్యులు ముందుకు వస్తే అసెంబ్లీలోనే సంతకాలు చేద్దామన్నారు. అవయవదానంపై మెదటి సంతకం తానే చేస్తానని వెల్లడించారు. అవయవదానం గొప్ప మానవీయ చర్య అని, మరింత మందికి జీవితాన్నిస్తుందని పేర్కొన్నారు.

# లెక్కకు మించి!

మొదటిపేజీ తరువాయి..

రూ. 26,981 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నది. 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు రుణాల మొత్తం 4,03,664 కోట్లు కాగా జీఎస్డీపీలో అప్పులు 27 శాతం అని వివరించింది. 2023-24 వరకు ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీల మొత్తం రూ.2,20,607 కోట్లు, మూలధనం కింద చేసిన ఖర్చు రూ.43,918 కోట్లు అని తెలిపింది. ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.83 శాతం నిధులు వచ్చినట్లు వెల్లడించింది.

**11 శాతం పెరిగిన ప్రభుత్వ నిధులు**

ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం 1,11,477 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందని 2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం ఇచ్చిన నిధులు రూ.76,773 కోట్లు అని కాగ్ తెలిపింది. స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం ఇచ్చిన నిధుల్లో 11 శాతం పెరుగుదల ఉందని వెల్లడించింది. 349 రోజుల పాటు 10,156  కోట్లు వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ సదుపాయాన్ని ప్రభుత్వం వినియోగించుకున్నట్టు కాగ్ నివేదిక పేర్కొన్నది.

# రేవంత్‌రెడ్డికి ఫ్రస్టేషన్ తగ్గలే

మొదటిపేజీ తరువాయి..

పోదామా? లేకుండా సిరిసిల్ల పోదామా? అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. వందరోజుల్లో తులం బంగారం అని ఎవరు చెప్పమన్నారు. ప్రజలు లంకె బిందెల కోసం ఎదురుచూడాలా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమం చేసి జైలుకు వెళ్లారా? మేము కూడా జైలుకు వెళ్లాం.ముఖ్యమంత్రి హుంకరిస్తున్నారు. నేను అనుకుంటే అక్కడ ఎవరు ఉండరని అంటున్నారు. మీరుం ఏం అనుకున్నా ఏం కాదు. చెన్నై సమావేశంలో సీఎంను నేను సమర్థిస్తూ మాట్లాడాను. పరిపాలన అంటే పంచ్ డైలాగ్‌లు కాదు. కక్షసాధింపు లేదంటున్నారు, మా పథకాలను ఎందుకు రద్దు చేశారు అని కేటీఆర్ అన్నారు. ఫార్మాసిటీ వద్దన్నారు, ఫార్మావిలేజ్‌లన్నారు. లగచర్లలో 9నెలలు రైతులు ధర్నా చేస్తే పట్టించుకోలేదన్నారు. అధికారులను రైతులు అడ్డుకుంటే అదిమాకు ఆపాదిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు

మొదటిపేజీ తరువాయి..

పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు జరిగాయి. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల విభజన, ప్రాంతాలు, బదలాయింపు పనులన్నీ ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో కొత్త స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ ఆమోద ముద్ర వేశారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు.. ఆయా డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాలను గుర్తించాలని కమిషనర్ అదేశాలు ఇచ్చారు. కొత్తగా ఏర్పాటు కానున్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు బంజారా హిల్స్, చిక్కడ్‌పల్లి, గండిపేట్, కొండపూర్, పెద్ద అంబర్‌పేట్ , కూకట్‌పల్లి, అమీన్‌పూర్, హసన్‌పర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాల గుర్తింపు పూర్తయింది. అద్దె భవనాలు లభించని మారేడ్‌పల్లి, మీర్‌పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, అల్వాల్ కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు.. ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని ప్రత్యేక గదుల్లో ఏర్పాటు కానున్నాయి.



# మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

**ఆగహ్రం వ్యక్తంచేసిన పండితులు, భక్తులు**

**అమరావతి- నీలగిరివార్త :** తిరుమలలో శ్రీవారి ఆలయం నుంచి విమానం మళ్లీ ప్రయాణించింది. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయంపై నుంచి దూసుకెళ్లింది. ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం ఆగమశాస్త్రానికి విరుద్ధం. ఈ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించాలని అనేక సార్లు కేంద్ర పౌర విమానయాన శాఖను తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. అయినా, తమ విజ్ఞని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడింది. ఇటీవల శాఖ ప్రస్తుత మంత్రి, ఏపీ నేత రామ్మోహన్ నాయకుడు సైతం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. ఇటీవల తరుచుగా విమానాలు శ్రీవారి ఆలయంపై నుంచి వెళుతున్నాయి. అయితే, గతంలో పోలిస్తే ఇవాళ గోపురానికి సమీపంపైనే విమానం వెళ్లింది. ఈ చర్యపై భక్తులు మండిపడుతున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి వెంటనే స్పందించి తిరుమల దేవస్థానాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త





## బంగారుగడ్డ ప్రాంతం అడ్డాగా గంజాయి మాదక ద్రవ్యాల దందా

**అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**డీఎస్పీరవీందర్ రెడ్డిని కోరినకాలనీల**

**నేతలు హనుమంతరెడ్డి,గోస్వామి రవీందర్ గిరి**



నీలగిరివార్త ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా

సాకి చెరువు పరిసర ప్రాంతాలలో, బంగారుగడ్డ ప్రాంతం అడ్డాగా చేసుకొని దొంగ చాటుగా గంజాయి, మాదకద్రవ్యాల చీకటి రహస్య వ్యాపారం చేస్తున్న వారిపై వెంటనే అట్టి వారిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, రాత్రి వేళలో పోలీసు పెట్రోలింగ్ విస్తృతంగా ఏర్పాటు చేయాలని, యువత పెడ మార్గంలో వెళ్లకుండా కాపాడాలని, స్థానిక డీఎస్పీ రవీందర్ రెడ్డి ని కలిసి వినతిపత్రాన్ని అందజేస్తున్న జంట కాలనీల అధ్యక్ష కార్యదర్శులు గోస్వామి,రవీందర్ గిరి

## శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం పంచాంగం ఆవిష్కరణ

**ఆవిష్కరించిన పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతీ స్వామి**



నీలగిరివార్త ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా

శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం పంచాంగం ఆవిష్కరించిన పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతీ స్వామివారు.మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనికి చెందిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం పంచాంగాలను పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురు శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి వారు 27వ తేది గురువారం ఆవిష్కరించారు.

## మంత్రి సీతక్కపై ఉర్దూ రాదని అవహేళన చేసిన అక్బరుద్దీన్ పై నిప్పులు జరిగిన సంగీత మహేందర్

కూకట్ పల్లి మార్చి 27 నీలగిరి వార్త



తెలంగాణలో ఉంటూ తెలుగులో మాట్లాడకుండా అహంకారంతో ఉర్దూ అర్థం కాదు అంటూ మహిళా మంత్రిని అవహేళన చేయడం కరెక్ట్ కాదు. అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ సంగీత మహేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ అధికార భాష తెలుగు ఉంది. ముందు నీవు తెలుగు నేర్చుకో అంటూ అక్బరుద్దీన్ ఓవైసీకి సూచించారు. ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అహంకారంతో అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడడం ఆయన విజ్ఞతకు వదిలేద్దాం. అని ఆయన అన్నారు. తెలంగాణ అధికార భాష మాట్లాడటం రాదు కానీ పక్క వాళ్లకు ఉర్దూ రాదని మాట్లాడటం ఆయన వివేకానికి అడ్డం పడుతుంది ఓవైసీ ముందు తెలుగు మాట్లాడడం నేర్చుకో మీ భాషపై మీకు ఎంత అభిమానం ఉందో మా భాషపై మాకంతే ప్రేమ ఉంది. తోటి సభ్యులకు అవహేళన చేసి మాట్లాడడం పై మీ జాతి కూడా మిమ్మల్ని క్షమించదు అని ఆయన నిప్పులు చేరిగారు. తోటి సభ్యులపై మీకున్న గౌరవం ఈ మాటను బట్టి అర్థమవుతుంది ప్రశాంతమైన వాతావరణంలో అలజడి సృష్టించాలని చూడడం సభ్య సమాజానికి మంచిది కాదు ఓవైసీ ముందు మీరు తెలుగు నేర్చుకోండి. తెలంగాణ అధికార భాష కూడా తెలుగే అన్న విషయం తెలుసుకోండి అని అంటూ సంగీత మహేందర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదు లీటర్ల నాటు సారా ద్విచక్ర వాహనం వ్యక్తి అరెస్ట్

**నాటు సారా తయారు చేసిన అమ్మిన చర్యలు తప్పవు**

**దేవరకొండ ఎక్సైజ్ శ్రీనివాస్**



దేవరకొండ నీలగిరి వార్త

నాటు సారాను తయారుచేసిన అమ్మిన చట్టపరంగా చర్యలు చేపడతామని దేవరకొండ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. చింత చెట్టు తండా నుండి మల్లేపల్లి కి వచ్చే దారిలో ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న ఐదు లీటర్ల నాటు సారాను తరలిస్తున్న వ్యక్తిని ద్విచక్ర వాహనాన్ని బుధవారం రాత్రి పట్టుకున్నట్లు దేవరకొండ సీఐ శ్రీనివాస్ తెలిపారు. నాటు సారా అమ్మిన తయారు చేసిన చట్టపరమైన చర్యలు చేపడతామని ఈ కార్యక్రమంలో ఇద్దరు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంభం, ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి

**ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 27:



మెదక్ జిల్లాలో యాసంగి 2024-25 వరి పంట కోనుగోలు నిమిత్తం ధాన్యము కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మాసంలో అవసరానికి తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.
గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పౌర సరఫరా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగీ ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు,తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.
ధాన్యం తూకంలో పారదర్శ కంగా ఉండాలని,నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. మద్దతు ధరకే విక్రయించాలి. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు.
రైతులు తమ ధాన్యాన్ని తాలు,తప్ప లేకుండా,తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కేంద్రాలకు తరలించాలని సూచించారు.ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320,సాధారణ రకానికి రూ.2300 నిర్ణయించినందని వెల్లడించారు.నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకు వచ్చి,మద్దతు ధర పొందాలని సూచించారు.ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం రబీ సీజన్ కోతలు మొదలవుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 21 మండలాల్లో ఏప్రిల్ మాసం నుండి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ అధికారులకు తెలిపారు.ధాన్యాన్ని సేకరించేందుకు 480 కేంద్రాలు ప్రారంభించనున్నట్లు వివరించారు.రైతులకు టోకెన్లు ఇవ్వాలని, దాని ప్రకారం కొనుగోళ్లు చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు చేసినప్పుడు రైతు ఐరిస్ కూడా తీసుకోవాలని సూచించారు.ఆయా కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసు కోవాలన్నారు.ఆయా శాఖల అధికారులు కొనుగోళ్లు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించా రు.అందుబాటులో పరికరాలు జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటు లో ఉన్నాయని అదనపు కలెక్టర్ వెల్లడించారు.
టార్పాలిన్లు 14919,తూకం వేసే యంత్రాలు 700,ప్యాడీ క్లీనర్లు 500 తేమ శాతం చూసే మెషిన్లు 700 అందుబాటులో



ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి, వినయ్,డి.ఎం.సివిల్ సప్లయ్ జగదీష్ కుమార్,జిల్లా పౌరసరఫల అధికారి సురేష్ రెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి, యాదయ్య,డి.సి.ఒ, కరుణాకర్,లీగల్ మెట్రాలజీ అధికారి, సుధాకర్,ఆర్డీవోలు మెదక్ రమాదేవి,తూఫ్రాన్ జై చంద్ర రెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి,ఐకెపి,పిఎ సి.ఎస్,మార్కెట్ చైర్మన్లు, రైస్ మిల్లర్స్,అసోసియేషన్ రవాణా,శాఖ పాల్గొన్నారు.

## శాసనసభలో కేటీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్

కూకట్ పల్లి మార్చి 27 నీలగిరి వార్త

మేం నిజంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే వాళ్లు అక్కడ కూర్చుని నోటికొచ్చినట్లు మాట్లాడేవారు కాదు అని చంచలగూడ జైల్లోనో, చర్లపల్లి జైల్లోనో మమ్మల్ని పెట్టినచోటే ఉండేవారు.అని సి ఎం రేవంత్ రెడ్డి అన్నారు. డ్రోన్ ఎగరేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు.కానీ అధికారం అడ్డుపెట్టుకుని ఎంపీగా ఉన్న నన్ను చర్లపల్లి జైల్లో పెట్టారు .16 రోజులు నన్ను డిటెన్షన్ సెల్లో ఒక మనిషి కూడా కనిపించకుండా మమ్మల్ని నిర్బంధించిన ఆ కోపాన్ని బిగపట్టుకున్నాం తప్ప కక్ష సాధింపునకు పాల్పడలేదు అని ఆయన అన్నారు.లైట్లు ఆన్ లోనే పెట్టి ఒక్క రాత్రి కూడా పడుకోకుండా జైల్లో గడిపేలా చేశారు .కరుడు గట్టిన నేరస్తున్ని బంధించినట్లు ఒక పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న నన్ను బంధించారు. అని ఆయన



భావోద్వేగానికి లోనయ్యారూ.. వాళ్ల తప్పులను దేవుడు చూస్తాడు..అంతకు అంత అనుభవిస్తారు అనుకుని ఊరుకున్నా నా మీద కక్ష చూపిన వారిని దేవుడే ఆసుపత్రిపాలు చేశాడు.చర్లపల్లి జైలు నుంచి నా బిడ్డ లగ్నపత్రిక రాసుకోవడానికి వెళ్లకుండా అడ్డుకున్నారు .రాజకీయ కక్ష సాధింపులంటే మీవి కదా అంటూ ఆయన ప్రశ్నించారు.అయినా నేను కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదు .నిజంగానే నేను కక్ష సాధించాలనుకుంటే మీ కుటుంబమంతా చర్లపల్లి జైల్లో ఉండేవారు అని ఆయన అన్నారు. కానీ ఆ పని నేను చేయలేదు.. మేం విజ్ఞత ప్రదర్శించాం.. ప్రజలు అధికారం ఇచ్చింది నా కక్ష తీర్చుకోవడానికి కాదని నేను విజ్ఞత ప్రదర్శించా సొంతపార్టీ ఆఫీసులో బూతులు తీయించి రికార్డు చేయించినా చెంపలు వాయించే శక్తి ఉన్నా నేను సంయమనం పాటించా ..ఎవరివి కక్ష సాధింపు చర్యలో తెలంగాణ సమాజం ఇదంతా గమనిస్తోంది.అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ఏర్పాట్లు పూర్తి

**భారీ ఎత్తున జనసమీకరణకు రూట్ మ్యాప్**

**హుజూర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ క్యాడర్,లీడర్ తో సమీక్ష**

**అధికారులతో కలసి సభాస్థలి ఏర్పాట్లు పరిశీలన**

**సభా స్థలికి రాజీవ్ ప్రాంగణంగా నామకరణం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

నీలగిరి వార్త, హుజూర్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయం సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేశామని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెల్ల రేషన్ కార్డు దారులందరికి సన్న బియ్యం అందించే ప్రక్రియను హుజూర్ నగర్ నుండి ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు ఉత్తమ్.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉగాది పర్వదినం రోజున హుజూర్ నగర్ నుండి ప్రారంభించడానికి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అదే రోజు ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు 40 వేలకు తగ్గకుండా జన సమీకరణకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమ ప్రారంభోత్సవ సభాస్థలికి రాజీవ్ ప్రాంగణంగా నామకరణం చేసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

ఈ సందర్భంగా గురువారం ఉదయం హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభాస్థలి ఏర్పాట్లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పౌర సరఫరాల కార్యదర్శి డి.ఎస్.చౌహన్,జిల్లా కలెక్టర్ నందాలాల్ తేజస్ పవార్,ఎస్.పి నరసింహ తదితర అధికార యంత్రాంగంతో కలిసి ఆయన పరిశీలించారు.అనంతరం ఉత్తమ్ హుజుర్ నగర్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తోందని ఏ ఒక్క రైతు అధైర్య పడాల్సిన అవసరం ఉండదని భరోసా ఇచ్చారు.రైతు పండించిన ప్రతి గింజను మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు.అంతకు మించి సన్నాలను ప్రోత్సాహించేందుకు గాను ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయలు బోనస్‌తో అద్భుతమైన ఫలితాలు సాధించామన్నారు.

బి.ఆర్.ఎస్ పాలనలో జరిగిన విధ్వంసంనుండి రైతాంగాన్ని బయట పడేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందాన్నారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఇక్కడికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన 2,000 సింగిల్ బెడ్ రూమ్ లను పరిశీలిస్తారన్నారు.హైదరాబాద్ తరహాలో ఇక్కడ రింగ్ రోడ్ నిర్మించడంతో పాటు హుజుర్ నగర్,కోదాడ నియోజకవర్గ కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నట్లు ఉత్తమ్ వివరించారు.రాష్ట్రంలో 80 శాతం మంది పేదలకు సన్నబియ్యం అందించేందుకు ఉద్దేశించబడిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమం హుజూర్ నగర్ నుండి ప్రారంభం కావడం మహదానందంగా ఉందన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి.

## గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ అడవి పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో గోవిందరాజు స్వామి (గోవిందాద్రి) దేవాలయంలో జరిగే తేదీ 06-04-2025 నుంచి 26-04-2025 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అటవీ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఆలయ ప్రధాన అర్చకులు వరియోగుల శ్రీనివాస స్వామి తో కలిసి ఆవిష్కరించారు... మంత్రి ఏకైక పుత్రిక శ్రీమతి కొండా సుష్మిత పటేల్ జన్మదినం సందర్భంగా వేద ఆశీర్వచనం నిర్వర్తించడం జరిగినది.. ఈ సందర్భంగా ఆలయ అర్చకులతో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయడానికి వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తనాజీ వాకుడే తో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో సంప్రదింపులు జరిపి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని మంత్రిగారు




పేర్కొన్నారు. విద్యుత్ అలంకరణ, పారిశుద్ధ్యమ ఏర్పాట్లు, మంచినీటి సౌకర్యం, పోలీస్ ఫికెటింగ్, ఏర్పాటు చేయిస్తామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేస్తామని రథం కొరకు నేను గతంలో గది ఏర్పాటు చేశానని ఆ రథం మళ్లీ ఆ రూమ్ నుండి బయటకి తీసుకొచ్చి నగరవ్యాప్తంగా రథోత్సవం నిర్వహించాలని స్థానికంగా ఉన్న భక్తులు ముదిరాజ్ కులస్తులు స్వచ్ఛందంగా రథోత్సవంలో పాల్గొనాలని సూచించారు. అదేవిధంగా గోవిందరాజస్వామి దేవాలయాన్ని ఆర్థికంగా పరిపుష్టి కలిగిన ఆలయాలకు అడాప్ట్ చేసి ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న అర్చకులకు వేతనాలు వచ్చే విధంగా అదేవిధంగా ధూపదీప నైవేద్యాలు జరిగే విధంగా దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ శ్రీధర్ తో మాట్లాడి నివేదిక కోరుతామని జిల్లా దేవాదాయ శాఖసహాయ కమిషనర్ రాముల సునీత తో మాట్లాడి సమగ్రమైన నివేదిక కోరుదామని మంత్రిగారు పేర్కొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల తేదీని పొడిగించాలి

**తాసిల్దార్ కార్యాలయంలో సాంకేతిక లోపం ఉందంటు ధ్రువీకరణ పత్రాల ఆలస్యం**

**కులము ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో యువత దరఖాస్తు**

**తాసిల్దార్ కార్యాలయంలో పని భారంతో ఆలస్యం**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చా ఉ పాధ్యక్షులు ఎర్రోళ్ల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంల దరఖాస్తులు ఐదో తేదీ వరకు మాత్రమే ఉండడంతో కులము ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో యువత దరఖాస్తు చేసుకున్నారు తాసిల్దార్ కార్యాలయంలో పని భారంతో ఆలస్యం అయ్యే అవకాశం ఉ న్నందున ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలి అన్నారు రేషన్ కార్డు లేని యువత ఆందోళన చెందుతున్నారు కావున వారికీ అవకాశం కల్పించాలి గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంపిక కాబడిన లబ్ధిదారులకు ఇప్పటివరకు నిధులు మంజూరు కాలేదు తక్షణమే వారికి నిధులు మంజూరు చేసి యూనిట్లు గ్రౌండింగ్ చేసి రాష్ట్ర వార్షిక బడ్జెట్లో నిధుల కేటాయింపులు కాగితాలకే పరిమితమయ్యాయి పరిమితం కాకుండా ప్రభుత్వం చిత్త శుద్ధితో నిధులు మంజూరు చేసి బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలంటూ బ్యాంకు లింకేజీ వలన బీసీ ఎస్సీ ఎస్టీ యువకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం సమస్యను గుర్తించి కార్పొరేషన్ల ద్వారా నిధులు మంజూరు చేసి ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా ఎర్రోళ్ల రాజు అన్నారు.

# వాడి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**బిజెపి జిల్లా నాయకులు ఈర్ల రంజిత్ రెడ్డి**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చ్ 27:

హవేలీ ఘనపూర్ మండలం వాడి గ్రామంలో మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘు నందన్ రావు ఎంఎన్ఆర్ఈజీఎస్ కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా ఇచ్చినటువంటి నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులు బిజెపి జిల్లా నాయకులు ఈర్ల రంజిత్ రెడ్డి,వాడి గ్రామం బూత్ అధ్య క్షుడు ఇమ్మడి కిష్టయ్య గ్రామంలో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఈర్ల రంజిత్ రెడ్డి మాట్లాడు తూ ఇట్టి నిధులు మంజూరు చేసినందుకు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో బూత్ ప్రధాన కార్యదర్శి రాజేష్ రెడ్డి,మండల నాయకులు బక్కంగారి సాయిలు,కర్రని బీరయ్య, గ్రామస్తులు యూత్ కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పండుగలు కలిసిమెలిసి సామరస్యంగా జరుపుకోవాలి

**ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



నీలగిరి వార్త నారాయణఖేడ్ మార్చి 27:

రంజాన్,ఉగాది పండుగలు ఒకేసారి వస్తున్నాయని, పండుగలు హిందూ, ముస్లింలు అందరూ కలిసి మెలిసి సామరస్యంగా జరుపుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొని ఖర్జూర పండుతో ఉపవాస దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కార్, టిపిసిసి సభ్యులు కె.శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రాకేష్ షెట్కార్, ఖేడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, ఆయా మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాహేర్, ముంతాజ్, సద్దాం, మైనోద్దీన్ ఖురేషి, యునూస్, సుబ్బుర్, వాజిద్, షారుఖ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం స్కీం తేదీని పొడిగించాలి

**రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తులు తీసుకోవాలి**


**ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ డిమాండ్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఏంసిపిఐయు పార్టీ కార్యాలయంలో ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం బాగానే ఉంది కానీ ఎమ్మార్వో ఆఫీసులలో క్యాస్ట్ ఇన్కమ్ సైట్ ప్రాబ్లమ్ వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఈ యొక్క పథకానికి అర్హులు అయ్యే విధంగా ప్రభుత్వం చూడగలరని ఇదే అదునుగా తీసుకొని కొంతమంది నాయకులు ప్రజల దగ్గర డబ్బులు లాగాలనే ప్రయత్నాలు చేస్తా ఉ న్నారు. ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోగలరు ఎమ్మార్వో ఆఫీసులలో క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు కూడా వేగవంతంగా జరిగేటట్లు చూడాలని కోరారు.

# తెలంగాణలో వరుసగా నాలుగోసారి 10వ తరగతి పేపర్ లీక్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తెలంగాణలో వరుసగా నాలుగోసారి 10వ తరగతి పేపర్ లీక్ 4 రోజుల్లో నాలుగో సారి పేపర్ లీక్ పరీక్షలు నిర్వహించడంలో దారుణంగా విఫలమైన విద్యాశాఖ జుక్కల్‌లో 10వ తరగతి గణిత ప్రశ్నాపత్రం లీక్.. ఏడుగురు అరెస్ట్ నకిరేకల్, మంచిర్యాల, వికారాబాద్ పేపర్ లీక్ ఘటనలు మరువక ముందే మరోసారి 10వ తరగతి పరీక్ష పేపర్ లీక్ అయింది. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి గణితం పేపర్ లోని ప్రశ్నలను కాగితంపై రాసి బయటకు పంపారు వాటికి సంబంధించిన సమాధానాల చిటీలు కూడా సెంటర్ లోని విద్యార్థులకు అందజేసి మాస్ కాపీయింగ్‌కు పాల్పడ్డారు. పేపర్ లీక్ సంబంధించిన వార్త అంతా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టగా విచారణ జరిపిన అధికారులు నిజమని నిర్ధారించారు. పరీక్షా కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ భీమ్, ఇన్విజిలేటర్ దీపికలను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ డీఈవో నిన్న రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. కొందరు ఉపాధ్యాయులు తమ పాఠశాలలో 100 శాతం ఫలితాలు సాధించేందుకు, ఇలా ప్రశ్నపత్రంలోని ప్రశ్నలు బయటకు పంపి మాస్ కాపీయింగ్ కు పాల్పడేలా చేసినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. ఓ విద్యార్థి తండ్రి, పాఠశాలలోని వాటర్ మ్యాన్‌తో కలిసి ప్రశ్నలు లీక్ చేసి చిట్టీలు పంపగా, ఈ విషయం తెలుసుకున్న కొంతమంది మీడియా ప్రతినిధులు ఆ ప్రశ్నలు తీసుకొని సోషల్ మీడియాలో వైరల్ చేశారు ఈ వ్యవహారంలో ఇద్దరు విద్యార్థులు, ఇద్దరు మీడియా ప్రతినిధులు, విద్యార్థి తండ్రి, వాటర్ మ్యాన్, జీపీ కారోబార్ మొత్తం ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారుల్లో అయోమయం

**బీసీ విద్యార్థి సంఘం,గిరిజన సంఘం ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,సభావత్ వినోద్ నాయక్ లు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ల స్వయం ఉపాధి నిమిత్తం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లో సాంకేతిక సమస్యలతో చాలా మంది అర్జీదారులు అయోమయంలో వున్నారు. గతంలో కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసు కున్న వాళ్ళలో లబ్ది పొందని వారికి సైతం ఇది వరకు దర ఖాస్తు చేసుకున్న బెనిఫిషరి నంబర్ వచ్చి దరఖాస్తు తిరస్కరణకి గురవుతుంది.లబ్ది పొందని వారి దరఖాస్తులు తిర స్కరణకు గురవడంతో లబ్దిదారులు అయోమయంలో వున్నారు. ప్రభు త్వం నుండి ఎలాంటి లబ్ది పొందకున్నా ఇప్పుడు దరఖాస్తు చేసుకుందామంటే తిరస్కరణకు గురవడంతో నిరుద్యోగ యువత నిరాశకు లోనవ్వాల్సి వస్తుంది.ఈ సమస్య పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత పథకంలో లబ్ది పొందని వారికి న్యాయం చేయాలని,గత అర్జీదారులకు మొదటి ప్రాధా న్యత ఇవ్వాలని కోరడం జరుగుతుంది.అదే విధంగా నూతన ఆదాయ,కులం సర్టిఫికెట్ల కోసం అప్లై చేసిన వారికి ఆదాయ ధృవపత్రం జారీ విషయంలో జాప్యం జరుగుతున్నందువల్ల పథకం దరఖాస్తు గడువును పెంచాలని కోరుచున్నాము.

# పెద్దమ్మ గుడి వద్ద సాంప్రదాయబద్ధంగా ఉగాది వేడుకలు






కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి నర్సింలు ఉగాది పండగను హిందూ సంప్రదాయం ప్రకారం పెద్దమ్మ గుడి వద్ద ముదిరాజ్ జెండా ఎగురవేయాలని ఎగురవేసి పచ్చడితో సాంప్రదాయ ప్రకారం అమ్మవారిని కొలుచుకొని జెండా పండగ ముదిరాజులకు ఉగాది అని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో బట్టు విట్టల్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రతిసారి ఇలాగనే ఎగరవేయడం జరుగుతుంది. ఈసారి కూడా అమ్మవారి దగ్గర జెండా ఎగురవేసి పచ్చడితో సంస్కృతి ప్రకారం పెద్దమ్మ దగ్గర పంచాంగం పఠించాలని ఎవరికీ ఏ విధంగా ఉంది అని పెద్దమ్మ ఆలయం వద్ద అందరూ ఏకతాటిపై ఉండి విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

# సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నీలగిరి వార్త నారాయణఖేడ్ మార్చి 27:

సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర మరియు బాలికల హాస్టల్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంపంగి గ్రూప్ ఆఫ్ కం పెనీ చైర్మన్ రమేష్ సంపంగి, సీఈఓ సురేష్ సంపంగి మాట్లా డుతూ.. నెల రోజులు ఉపవాసాలు దీక్షలు ఉంటున్న చిన్నా రులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉం దన్నారు. హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్ణిత ధర కంటే అధిక డబ్బులు వసూలు చేయకూడదు

**-నూతన సేవలపై అవగాహన**

**-టీఎస్ టీఎస్ జిల్లా మేనేజర్ ప్రదీప్ కుమార్**



నీలగిరి వార్త నారాయణఖేడ్ మార్చి 27:

మీసేవ కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణిత ధరకంటే అధిక డబ్బులు వసూలు చేయకూడదని జిల్లా టీఎస్ టీఎస్ మేనేజర్ ప్రదీప్ కుమార్ అన్నారు. గురువారం మీసేవలో నూతనంగా వచ్చిన శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్, రాజీవ్ యువ వికాస్ సేవలపై నారాయణఖేడ్ మీసేవ నిర్వాహకులకు అవగా హన కల్పించారు.గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ ద్వారా ప్రజలకు సేవలు మెరుగుపరచ డానికి నూతన సేవలను అందుబాటులోకి తీసుకోని రావడం జరిగిందన్నారు. నూతనంగా మీసేవ లో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలను అందుబాటులో వచ్చాయని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ప్రతి కేంద్రంలో మంచినీటి సౌకర్యం కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు సయ్యద్ షరీఫ్,సుధాకర్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకున్న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి

**ఆగని గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు అలాగే గర్భ విచ్చితి ప్రక్రియలు కూడా..**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో గల సమన్విత హాస్పిటల్ నందు జరుగుతున్న అక్రమ కార్యకలాపాల గురించి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కామారెడ్డి గత రెండు సంవత్సరాలుగా ఇట్టి ఆసుపత్రికి హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ ఆసుపత్రిలో అక్రమ కార్యకలాపాలు నిర్వహించడం ఆగలేదు మరియు ఇట్టి ఆసుపత్రిలో చాలా కాలం నుండి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు విరివిగా జరుగుతున్నది అలాగే గర్భ విచ్చితి ప్రక్రియలు కూడా నిర్వహిస్తున్నారు. ఇట్టి విషయాన్ని గమనించిన జిల్లా వైద్య శాఖ అధికారులు ఎన్నోసార్లు నోటీసులు జారీ చేయడం జరిగింది గతంలో కూడా ఇదే ఆసుపత్రి యాజమాన్యం కౌసల్య హాస్పిటల్ పేరుతో అక్రమ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు గర్భవిచ్చితి ప్రక్రియలు స్కానింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినందున డేకాయ్ అపరేషన్ చేపట్టి కౌసల్య హాస్పిటల్ ను సీజ్ చేయడం జరిగింది, అయినప్పటికీ ఈ ఆసుపత్రి యాజమాన్యం తమ తీరు మార్చుకోకుండా అక్రమ సంపాదన మార్గం కు అలవాటు పడి ఇదే యాజమాన్యం కొత్తగా సమన్విత హాస్పిటల్ పేరుతో మరొక కొత్త ఆసుపత్రి ప్రారంభించింది ఇట్టి ఆసుపత్రిలో యదేచ్ఛగా స్కానింగులు చేస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ గర్భవిచ్చితి ప్రక్రియలు అబార్షన్లు చేస్తున్నారు.

అలాగే జూలై 2024 సంవత్సరంలో ఈ ఆసుపత్రి యాజ మాన్యం ఒక ఆడ శిశు విక్రయం కేసులో కూడా పాలు పం చుకోవడం జరిగింది ఇట్టి ఆసుపత్రి మేనేజ్ మెంట్ అయిన టువంటి విట్టం నడిపి సిద్ధిరాములు మరియు డాక్టర్ విట్టం ప్రవీణ్ కుమార్ ఇట్టి శిశువిక్రయం కేసులో పాల్పంచుకున్నం దున వీరిపైన ఎఫ్.ఐ.ఆర్ .నంబర్ 420 /2024 ప్రకారం కామారెడ్డి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయడం జరిగింది. ఐ. పి. సి సెక్షన్ 80, 81 మరియు పి.సి .పి .ఎన్ .డి .టి .యాక్ట్ (గర్భస్థ పిండ లింగ్ నిర్ధారణ పరీక్ష చట్టం )కింద చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది ఇట్టి ఆడ శిశు విక్రయం కేసులో ఆసుపత్రి యాజమాన్యం పాల్గొనందున ఈ సమాన్విత హాస్పిటల్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు నోటీసులు ఇచ్చి సీజ్ చేయడం జరిగింది కానీ ఆసుపత్రి యాజమాన్యం నోటీసు ఇచ్చిన తర్వాత తగినంత సమయం ఇవ్వకుండా ఆసుపత్రి సీజ్ చేయడం అన్యాయం అని హైకోర్టులో వైద్య శాఖ పైన కేసు వేయడం జరిగింది హైకోర్టు వారు వైద్యశాఖ సీజు చేసిన తీరుకుగాను మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ స్టే ఆదేశాలు జారీ చేసింది మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు తగిన నిబంధనల ప్రకారం శోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఇట్టి ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు గత ఆరు నెలల నుండి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూ అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సమన్విత హాస్పిటల్ పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి అనేక రకాల ప్రక్రియలు చేపట్టడం జరిగింది. ఇదే క్రమంలో ఇట్టి హాస్పిటల్ యాజమాన్యం స్కానింగ్ మిషన్లు తీసుకుని గృహాలలో స్కానింగ్ చేయడానికి వెళుతున్న విషయాలు గుర్తించి గృహంలో ఉ ంచినటువంటి స్కానింగ్ మిషన్ ను మరియు వాహనం లో తీసుకునేళ్తున్న స్కానింగ్ మిషన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. ఇట్టి స్కానింగ్ మిషన్లను సీజ్ చేసి ఈ స్కానింగ్ మెషిన్లు నిర్వహిస్తున్నటువంటి సమన్విత హాస్పిటల్ యాజమాన్యం పైన కామారెడ్డి జిల్లా కోర్టులో కేసు దాఖలు చేయడం జరిగింది ఈ విధంగా సమన్విత హాస్పిటల్ పైన పి.సి.పి.ఎన్. డీ.టి.చట్టం మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడానికి జిల్లా వైద్య శాఖ నిర్విరామంగా శ్రమించి అనేక రకాల సాక్ష్యాలు సేకరించి కేసు ఫైలు చేయడం జరిగింది ఈ సమన్విత హాస్పిటల్ యాజమాన్యం జిల్లా వైద్య శాఖ పైన హైకోర్టులో రిట్ పిటిషన్ వేసినందున ఆ రిట్ పిటిషన్ ను సవాలు చేస్తూ హైకోర్టులో వైద్య శాఖ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది గత ఆరు నెలల నుండి ఈ రిట్ పిటిషన్ పైన హైకోర్టులో విచారణ జరిగింది .వైద్యశాఖ తరఫున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తగిన సాక్ష్యాలు కావలసిన డాక్యుమెంట్లు , ఆధారాలు సేకరించి పకడ్బందీగా కౌంటర్ ఆఫీడవిట్ హైకోర్టులో వేయడం జరిగింది. హైకోర్టు వారు జిల్లా వైద్యశాఖ వారు సమర్పించిన సాక్షాధారాలు మరియు షో కాజ్ నోటీస్ డాక్యుమెంట్లు ,ఇతర ఆధారాలు తీసుకుని మరియు సమన్విత ఆసుపత్రిలో జరుగుతున్నటువంటి అక్రమ కార్యకలాపాలు చట్ట విరుద్ధమైన చర్యలు భ్రూణ హత్యలు, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు , ఆడ శిశు విక్రయం తదితర సంఘటనల వివరాలను సాక్షాధారాలతో హైకోర్టులో సమర్పించడం జరి గింది. ఇట్టి సాక్షాధారాలు సేకరించడానికి వైద్య శాఖ అధికా రులు ఆరు నెలల నుండి రాత్రింబవళ్లు శ్రమించి పకడ్బందీ చర్యలతో తగిన డాక్యుమెంట్లు హైకోర్టులో సమర్పించి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడం వలన హైకోర్టు వారు నిజనిర్ధారణ చేసి మరియు ప్రజా శ్రేయస్సు దృష్ట్యా చాలా కాలంగా చట్ట విరుద్ధమైన అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సమన్విత ఆసుపత్రి సర్వీసులు కొనసాగడానికి వీలులేదని మరియు ఈ ఆసుపత్రిలో ఎలాంటి వైద్య సేవలు మరియు చికిత్సలు నిర్ధారణ పరీక్షలు స్కానింగ్ పరీక్షలు నిర్వహించడానికి వీలులేదని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కామారెడ్డి వారు సమన్విత ఆసుపత్రికి వెళ్లి హైకోర్టు ఆదేశాలను అమలు చేయడానికి తగిన ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. ఈ ప్రొసీడింగ్స్ పత్రాలను ఆసుపత్రి యాజమాన్యం తీసుకోవడానికి నిరాకరించడం జరిగింది. కనుక ఇట్టి కోర్టు ఆదేశాలను మరియు ప్రొసీడింగ్ పత్రాలను సమన్విత ఆసుపత్రి భవనం ద్వారాలకు అతికించడం జరిగింది. కామారెడ్డి జిల్లా ప్రజలకు మరియు వైద్యరంగంలో ఉన్నటువంటి వారికి అందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున తెలియజేయునది ఏమనగా హైకోర్టు




వారి ఆదేశాల ప్రకారం ఇట్టి సమన్విత ఆసుపత్రి నందు ఎలాంటి సేవలు నిర్వహించడానికి వీలు లేదు కనుక ఈ సమన్విత ఆసుపత్రికి సేవల కోసం ప్రజలు వెళ్లకూడదు అని పత్రికాముఖంగా తెలియజేయుచున్నారు మరియు ఇకముందు హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా సమన్విత ఆసుపత్రి వారు ఏవైనా కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని అధికారులు హెచ్చరించడం జరిగింది కనుక కామారెడ్డి జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని అధికారులు కోరుచున్నారు. ఈ సమన్విత ఆసుపత్రి యాజమాన్యం లో ఒకరైన డా.ప్రవీణ్ కుమార్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి రాష్ట్ర సంచాలకుల కార్యాలయానికి సరెండర్ చేయగా అతిడిని క్రమశిక్షణ చర్యల పైన కొమరం భీం అసిఫాబాద్ కు బదిలీ చేయడం జరిగింది అని వైద్య శాఖ అధికారులు తెలిపారు.



## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు /నీలగిరి వార్త ప్రతినిధి :**
అన్నారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితులకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎల్ ఓ సి అందజేశారు. అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాండూరు మున్సిపల్ నగరేశ్వర్ వార్డుకు చెందిన పూసల స్వరూపకు రూ. 1,25,000 /- (ఒక్క లక్ష ఇరువై అయిదు వేలు), అదేవిదంగా సాయిపూర్ కు చెందిన కుర్వ శ్రీనివాస్కు రూ 2,50,000 (రెండు లక్షల యాభై వేలు)ఎల్ఓసీలు మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మాజీ జెడ్పీటీసీ ధారసింగ్ ,కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నడికూడ మండల కేంద్రంలో తహసీల్దార్‌కి వినతిపత్రం ఇచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**కూకట్ పల్లి మార్చి 27 నీలగిరి వార్త**
నడికూడ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన " రాజీవ్ యువ వికాసం " పథకానికి కావాల్సిన కులం - నివాసం - ఆదాయం సిర్టిఫికెట్స్ కోసం యువత సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రహించి స్థానిక నడికూడ మండల కేంద్రం లో తహసీల్దార్ గారిని కలిసి సిర్టిఫికేట్స్ ఒక్క రోజు లేదా రెండు రోజుల్లో ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దొగేల వినయ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన పగడాల కాళీ ప్రసాద్ రావు



**కూకట్ పల్లి మార్చి 27**
ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామానికి చెందిన వేల్పుల సాంబలక్ష్మి ఇటీవల మృతి చెందగా తెలుసుకొని వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్ ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి ప్రధాన కార్యదర్శి బయ్య పైడి మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్ పీసాల సాంబయ్య వేముల సురేష్ బలవంతుల శ్రీకాంత్ ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు కొమ్ముల శరత్ ఉద్దేమారి చందు అర్షం రాజు అర్షం మధు మరియు కార్యకర్తలు మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం బీద మహిళలకు రంజాన్ కానుకలు



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గత 20 సంవత్సరాల నుంచి రంజాన్ కు కానుకలు ఇవ్వడం ప్రతాప రామకృష్ణ చేస్తున్నారు ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ ముస్లిం సోదర సోదరీ మనులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పండుగలు అందరం సంతోషంగా నిర్వహించుకోవాలని రెండు దశాబ్దాలకు పైగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది బిజెపి పార్టీ విధానం దేశద్రోహులకు మాత్రమే వ్యతిరేకం కానీ కుల మతాలకు అతీతం అందుకు నిదర్శనమే మోడీ 32 లక్షల రంజాన్ కిట్లు దేశవ్యాప్తంగా పేద ముస్లిం కుటుంబాలకు అందించడం అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ పిన్నిటి హన్మండ్లు సగ్గు రాహుల్ అన్నం నరసయ్య రేగుల శ్రీకాంత్ ముస్లిం నాయకులు దులేభాష తదితరులు పాల్గొన్నారు.



## జై బాపు జై భీమ్ లో పాల్గొన్న మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్

**కూకట్ పల్లి మార్చి 27 నీలగిరి వార్త**
ఏఐసిసి, పీసీసీ, డిసిసి, ఆదేశాల మేరకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం నడికుడా మండలలోని స్థానిక ప్రధాన కార్యదర్శి మలహాల్ రావు ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ నడికుడా మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సన్నహక్ సమావేశం కార్యక్రమం జరగగా ఈ కార్యక్రమంలో నడికుడా మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ పాల్గొని వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం తీసుకొచ్చారని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశించిన ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారాధ్యంలోప్రతి నియోజకవర్గం పరిధిలోని మండల, గ్రామస్థాయి వరకు ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉన్నదని సూచించారు, బిజెపి కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధులను,భారత రాజ్యాంగాన్ని, మా హక్కులను అవమానపరిచే విధంగా ఉందని అన్నారు జై



బాపూ జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ అనే కార్యక్రమాన్ని ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మలహాల్ రావు నడికుడా మండల మాజీ జడ్పీటీసి కోడెపాక సుమలత కర్ణాకర్, పాడి కల్పనా దేవి ప్రతాప్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు పార్నెం మల్లారెడ్డి,పెద్దబోయినా రవీందర్ యాదవ్,తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, గ్రామ కమిటీ అధ్యక్షులు.వివిధ కమిటీ సభ్యులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుల ఆదాయ సర్టిఫికెట్లలో జాప్యం లేకుండా జారీ చేయాలి

### తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**కూకట్ పల్లి మార్చి 27 నీలగిరి వార్త**
టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు అండగా ఉండడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం కొరకు అవసరమైన ఆదాయము మరియు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో జాప్యం జరగకుండా చూడాలని,దరఖాస్తు చేసుకున్నవారికి వీలయినంత తొందరగా వాటిని అందించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని దుండిగల్ తహశీల్దార్ కి,బాచుపల్లి తహశీల్దార్ కి మరియు కుత్బుల్లాపూర్ తహశీల్దార్ కి వినతిపత్రం అందచేసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్



రెడ్డి,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి,కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, జక్కుల మల్లేష్,పరశురాం గౌడ్, ధర్మారెడ్డి,శ్రీనివాస్,దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేష్,జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చిరంజీవి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కురుమ గొల్ల వేరువేరు కులాలు.. ఒకటి కాదు



### ఏనుగుల శ్రీనివాస్ మండల కురుమ సంఘం అధ్యక్షులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి సాధారణ వాడుక భాషలో కురుమగొల్ల అనే పదం వాడతారు దీనివల్ల కురుమలు గొల్లలు వేరువేరు కాదని ఒకే కులానికి చెందినవారని చాలామంది భావిస్తుంటారు. కానీ కురుమ కులం వేరు గొల్ల కులం వేరు. కురుమ కులస్తులు బిసి బి కాగా గొల్లలు బిసి డి కేటగిరి కిందకి వస్తారు. అయితే ప్రభుత్వ రికార్డుల్లో బిసి - బి బి సి - డి లుగా ఉన్నా నిత్య జీవితంలో మాత్రం కురుమ గొల్లలు ఒకరే అనే భావన ఉంది. దీనివల్ల కురుమ కులస్తులకు అన్యాయం జరుగుతుందనిబ్ఈ రెండు కులాలను ఒకే కులంగా భావించడం వల్ల గొల్లలకే ఎక్కువ మేలు జరుగుతుందని కురుమలను పూర్తిగా విస్మరిస్తున్నారని దీనివల్ల కురుమ కులస్తులు సామాజిక, ఆర్థిక , రాజకీయ రంగాల్లో వెనుకబడుతున్నారని గ్రహించిన కురుమ సంఘ నాయకులు, కురుమలు గొల్లలు ఒకటి కాదని రెండు వేరువేరు కులాలని తెలియజెప్పడానికి నడుం బిగించారు. దీనిలో భాగంగా జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల కనుకయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో మరియు ప్రతి మండల కేంద్రంలో ఆయా మండల తహసిల్దార్ కు గొల్ల కురుమలను వేరువేరుగా చూడాలని వినతిపత్రం అందజేస్తున్నారు. గురువారం రోజున చందుర్తి మండల కురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ నేతృత్వంలో కురుమ సంఘం నాయకులు మ్యాకల కొమురయ్య ఏనుగుల కృష్ణ ఏనుగుల శ్రీనివాస్ మ్యాకల పరుశరాములు బోడపట్ల కుంటయ్య ఏనుగుల పరుశరాములు వర్షిత్ లు చందుర్తి తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కురుమ సంఘం మండల అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ కురుమ కులస్తులు మరియు గొల్లలు యాదవులు ఒకటి కాదని రెండు కులాలను వేరు వేరుగా పరిగణించాలని అన్నారు. సాధారణ వాడుక భాషలో కురుమ గొల్లలు అనే పదం వాడినా ఇవి రెండు ఒకే కులం కాదని బీసీ సామాజిక వర్గంలో ఉన్నటువంటి వేరువేరు కులాల మాదిరిగానే గుల్ల కురుమలు కూడా వేరు వేరు అని ఒకటి కాదని అన్నారు.

## పేద కుటుంబానికి మాజీ సర్పంచ్ సంగీత మహేందర్ సహాయం



**కూకట్ పల్లి మార్చి 27 నీలగిరి వార్త :**
ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన వేల్పుల సాంబలక్ష్మి పేద కుటుంబానికి 50 కేజీల బియ్యం సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరుకుళ్ళ మాజీ సర్పంచ్ ఉడుత సంగీత మహేందర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఏ కష్టం వచ్చినా కాపాడుకుంటామని ఆయన అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో తను గ్రామ మండల నియోజకవర్గ ఆధ్వర్యంలో ప్రముఖ పాత్ర వహిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల్ ప్రెసిడెంట్ పి ఎ సి ఎస్ డైరెక్టర్ ఉడుత రాజేందర్ మాజీ ఎంపీటీసీ ఆర్షం వరుణ్ గాంధీ యువ నాయకులు ఉడుత మాధవ్ గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ న్యాతకాని ప్రదీప్ కాంగ్రెస్ నాయకులు నాగారపు మొగిలి మరియు తదితరులు పాల్గొన్నారు.

## యువత సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.. తనుగుల సందీప్..



**కూకట్ పల్లి మార్చి 27 నీలగిరి వార్త**
యువ సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువత సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులపై వివక్ష చూపించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యువత అభివృద్ధి చెందాలని రాజీవ్ వికాసం పథకం ప్రవేశపెట్టారని ప్రతి నిరుద్యోగికి న్యాయం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు రాజీవ్ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తక్కువ సమయంలో అత్యధిక ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, ఈ కార్యక్రమంలో వడ్డెపల్లి వేణు, కాడబోయిన రాజ్ కుమార్, రమేష్, శ్రీశైలం, సంతోష్, తదితరులు ఉన్నారు.

## నేడు శ్రీ భద్రకాళి అమ్మవారి ఓడి బియ్యం వేలంపాట

**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**
వరంగల్ నగరంలోని ప్రసిద్ధ శ్రీ భద్రకాళి దేవస్థానం లో భక్తులు అమ్మవారికి సమర్పించిన ఓడి బియ్యం సుమారు 20 క్వింటాల బియ్యం నేడు అనగా శుక్రవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట వెయ్యనున్నట్లు ప్రకటన విడుదల చేశారు. బహిరంగ వేలంలో పాలు పాల్గొనదలచిన వారు ఐదువేల రూపాయల ధరావతు సొమ్ము డి డీ రూపంలో చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని దేవాలయ కార్యనిర్వాక అధికారిని కమిషనర్ శేషు భారతి ప్రకటన విడుదల చేశారు.

## సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

**- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**

**- పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు**

**- స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి**

**- నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి**

**- సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.
జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు



పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, కామారెడ్డి గతంలో 27 కొనుగోలు కేంద్రాలు ఉండగా, ప్రస్తుతం మరో 156 కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు పెంచడం జరుగుతుందని తెలిపారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు కావలసిన ఎక్విప్మెంట్ సమకూర్చాలని తెలిపారు. పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అనువైన భూములను గుర్తించాలని రెవిన్యూ, గ్రామీణాభివృద్ధి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తొలుత ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్ ఎస్ ఈ టి ఐ ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ భవనాన్ని గుర్తించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫారం కుట్టుటకు మాచింగ్ బ్యాచింగ్ చేయాలని తెలిపారు. సదరం క్యాంపుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని, తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎల్డీఎం రవికాంత్, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, మెప్మా పిడి శ్రీధర్ రెడ్డి, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమం, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.



# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్.**

**పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.**

**స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి.**

**నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి.**

**సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి.**







వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈఓ డి. దివ్యదేవరాజన్ తో కలిసి సెర్ఫ్ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణిలతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు సూచనలు చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.

నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసర మైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.

కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.

స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హెూటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు.

ఈ వీడియో సమావేశం లో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్లో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దినదినము పెరుగుతున్న ఎండల తీవ్రత వలన ఇబ్బందులు పడుతున్న రైతులు, గుమస్తా,కార్మికులు, వ్యాపారస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, వ్యవసాయ మంత్రి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులకు, జిల్లా కలెక్టర్ కి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయాలని అభ్యర్థించిన మేరకు, గురువారం నుండి ఎండల తీవ్రత ఉండే మే నెల చివరి వరకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శ్రీ ఉప్పుల శ్రీనివాస్ , సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి జి రెడ్డి , ఇతర మార్కెటింగ్ అధికారులచే, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యుల సమక్షంలో ప్రారంభించబడినది. ఇట్టి 4000 మజ్జిగ ప్యాకెట్ల వితరణ కార్యక్రమమునకు చాంబర్ ప్రధాన కార్యదర్శి శ్రీ మడూరి వేద ప్రకాష్ , కోశాధికారి అల్లే సంపత్ , కాటన్ సెక్షన్ అధ్యక్షులు చింతలపల్లి వీరా రావు ప్లో, అడ్తి సెక్షన్ అధ్యక్షులు ఏన్ రెడ్డి లింగారెడ్డి , గుమస్తా సంఘం అధ్యక్షులు ఎనుముల మల్లేశం వారి కార్యవర్గ సభ్యులు, హమాలి కార్మిక సంఘాల ప్రతినిధులు మొదలగువారు హాజరైనారు.

## నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ లో నగరానికి చోటు దక్కడం హర్షణీయం

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.**

**దేశవ్యాప్తం గా ఎంపిక చేసిన 9 నగరాల్లో నగరానికి దక్కిన స్థానం.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ ఫేజ్-2 లో నగరానికి చోటు దక్కడం హర్షణీయం అని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వ డబ్ల్యు ఆర్ ఐ ప్రతినిధులతో బల్దియా ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని నిర్వహించిన ప్రజెంటేషన్ ను వీక్షించి సమర్థవంతం నిర్వహించుటకు తగు మార్పులు సూచించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గతం లో నర్సింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ ఫేజ్-1 లో భాగం గా బల్దియా చక్కటి ప్రతిభను కనబరచి పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి ప్రతిభను పరిగణలోకి తీసుకొని ఫేజ్-2 లో దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 9 నగరాల్లో జీ డబ్ల్యూ ఏం సి మరో మారు ఎంపిక కావడం గర్వకారణం అని అన్నారు. ఫేజ్-2 లో భాగం గా నగరం లో చేపట్టాల్సిన పనులను డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు దృశ్య మాధ్యమం ద్వారా ప్రదర్శిస్తూ ఏర్పాటు చేయాల్సిన మోడల్ పార్క్ లను వివరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నగర పరిధి లో నియోజక వర్గానికి ఒక మోడల్ పార్క్ ఏర్పాటు చేసే విధం గా ఉండాలని పలు మార్పులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ లు శ్రీనివాస్ సంతోష్ బాబు డి ఈ కార్తీక్ రెడ్డి ఏ ఈ రాగి శ్రీకాంత్ డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడొద్దు... పర్యావరణాన్ని నష్టపరచొద్దు

**సీఎం చేత "ప్లాస్టిక్ వినియోగం - ప్రమాద ఘంటికలు" పుస్తక ఆవిష్కరణ**

**పర్యావరణ పరిరక్షణకు సే నో టూ ప్లాస్టిక్: మంత్రి సురేఖ**

**మండలి చైర్మన్, స్పీకర్, సీఎం, డిప్యూటీ సీఎంలకు స్టీల్ టిఫిన్ బాక్సు అందజేత**


వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని... పర్యావరణాన్ని నష్టపరచొద్దని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. గురువారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్లాస్టిక్ వినియోగం ప్రమాద ఘంటికలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. మంత్రి కొండా సురేఖ పర్యావరణ పరిరక్షణకు సే నో టూ ప్లాస్టిక్ నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులకు జూట్ బ్యాగు, పుస్తకం, కాపర్ బాటిల్, స్టీల్ టిఫిన్ బాక్సు, బట్ట సంచులను మంత్రి కొండా సురేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖతో పాటు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి ఉన్నారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం 5,00,000,00,00,000 (5 లక్షల కోట్లు) కంటే ఎక్కువ ప్లాస్టిక్ సంచులు వాడి పారేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నిమిషం 10,00,000 (10 లక్షలు) వాటర్ బాటిళ్లు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తయిన మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలు 630 కోట్ల టన్నులు అని వివరించారు. వీటిలో 79% ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రాలు, నీటి వనరులలో పారేస్తున్నారన్నారు. మిగిలిన 12% ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిపై వదిలేస్తున్నారని చెప్పారు. 9% మాత్రమే రీసైకిల్ చేయబడుతున్నాయన్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు... మన కాల్వలు, సరస్సులు, నదీ ప్రవాహాలను అడ్డుకుంటున్నాయన్నారు. మొక్కలు, వృక్షాలు, జంతు జలాన్ని పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల కాన్సర్ కారక విషపూరిత వాయులు వెలువడుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైక్రో ప్లాస్టిక్ లు జంతువులు, మానవ శరీరాల్లోకి చొరబడతాయని, అందుచేత, ఎస్యూపీ వద్దు... సే నో టూ ఎస్యూపీ నినాదంతో ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో ఎస్యూపీ వినియోగం పూర్తిగా నివారించి బయో డిగ్రేడబుల్ వస్తువులను వాడాలని కోరారు.ప్లాస్టిక్ కవర్లు... నాన్ ఓవెన్ క్యారీ బ్యాగులు లాంటివి నివారించి జూట్, బట్ట సంచులను వాడాలని సూచించారు. జూట్ బ్యాగ్, బట్ట సంచులు..., అలాగే ప్లాస్టిక్ బ్లాటిల్స్ వినియోగాన్ని నివారించి దానికి బదులుగా గ్లాస్ బాటిల్స్, స్టీల్ బాటిల్స్ ఉపయోగించాలని.... వీరందరి సురేఖ కాపర్ బాటిల్ నేతలందరికీ అందజేశారు. ప్లాస్టిక్ బాక్సులలో ఆహారాన్ని వినియోగించొద్దని తెలియజేస్తూ స్టీల్ టిఫిన్ బాక్సును అందజేశారు.

## ఎంపీ రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ


వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన తెలంగాణలోని సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో బైపాస్ రోడ్డుకు సమీపాన ప్రతిపాదిత రైలుమార్గంలో భూములు కోల్పోతున్న రైతులకు సముచిత రీతిలో నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు.ఎంపీ రవిచంద్ర గురువారం మధ్యాహ్నం మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంటులోని ఆయన ఛాంబర్ లో కలిశారు. శ్రీరాజరాజేశ్వర స్వామి కొలువైన వేములవాడ క్షేత్రం ప్రతినిత్యం వేలాదిమంది భక్తుల రాకపోకలతో దినదినాభివృద్ధి చెందుతుండడంతో పట్టణాభివృద్ధి సంస్థ కూడా ఏర్పాటైందని ఎంపీ రవిచంద్ర మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు.దైవ దర్శనం కోసం వచ్చే భక్తులు రోజురోజుకు పెరుగుతుండడం,పట్టణం విస్తరిస్తుండడం, మరింత అభివృద్ధి చెందుతున్నందున మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కొత్తగా రైల్వే లైన్,స్టేషన్, బస్టాండుల నిర్మాణాలను ప్రతిపాదించడం జరిగిందన్నారు.ఇందుకుగానుఏటా మూడు పంటలు పండే విలువైన భూములను 10 ఏండ్ల కిందటే అధికారులు సేకరించారని రైల్వే మంత్రి వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వివరించారు.అయితే, ఇప్పటిదాకా అక్కడ ఎటువంటి పనులు మొదలు కాలేదని,పంటలు వేయలేక,విక్రయవిక్రయాలు లేక 300 రైతు కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతుండడాన్ని ఎంపీ వద్దిరాజు మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు.భక్తుల వాహనాల పార్కింగ్ కోసం గుడికి సమీపాన ఉన్న చెరువు పక్క భూములను గతంలో ప్రభుత్వం సేకరించి ఎకరాకు 94లక్షల చొప్పున పరిహారంగా చెల్లిందని రైల్వే మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడను సందర్శించిన సందర్భంలో భూములు కోల్పోయిన వారికి గతంలో కంటే మూడు రెట్లు పెంచి నష్టపరిహారం అందిస్తామన్న హామీ కార్యరూపం దాల్చకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి వైష్ణవ్ కు చెప్పారు.ఈ భూముల ప్రస్తుత మార్కెట్ ధర ఎకరాకు 3 కోట్లు ఉందని,ఆ విధంగా నష్ట పరిహారం అందించి న్యాయం చేయాల్సిందిగా బాధిత రైతుల పక్షాన ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు.ఎంపీ రవిచంద్ర సమర్పించిన వినతి పత్రాన్ని మంత్రి వైష్ణవ్ సావధానంగా చదివి రైతులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు.

## జర్నలిస్టులకు రాయితీ కల్పించి ఆదుకోండి: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.





రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరిం చాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు.ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ,కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలం దిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పిం చడమనేది సమంజసం,సముచితమని పార్లమెంట్లో జర్నలిస్టుల రక్ష పక్షాన మాట్లాడుతూ ఎంపీ రవిచంద్ర ప్రసంగించారు.

## రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

**వచ్చే డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టు పనులన్నీ పూర్తి.**

**రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**





హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ గత పదేళ్ల నుంచి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ పేజ్ -3 ప్యాకేజ్ 3 లో భాగంగా ఏర్పాటుచేసిన నూతన మోటార్ల ద్వారా నీటి విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేట టోల్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్టేషన్ ఘన్ పూర్, వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి చేరుకోగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సాగునీటి పారుదల శాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

హెలిప్యాడ్ నుంచి దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ కు మంత్రులు చేరుకొని సొరంగం తో పాటు మోటార్ యూనిట్లను మంత్రులు పరిశీలించారు. దేవాదుల నీటి పంపింగ్ ను స్విచ్ ఆన్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అక్కడే ఉన్న సాగునీటిపారుదల శాఖ అధికారులు, ఆస్ట్రియాకు చెందిన ఇంజనీర్ల బృందంతో మంత్రులు సమావేశమై నీటి పంపింగ్ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ కు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్. నాగరాజు , యశస్విని రెడ్డిలతో చేరుకున్నారు. దేవాదుల పైపు ద్వారా రిజర్వాయర్ లోకి వస్తున్న నీటి ప్రవాహాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును అన్ని రకాలుగా పూర్తి చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు మాట ఇస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి అన్ని ఫేజ్ లు, అన్ని లింకులు, అన్ని మోటార్లు, అన్ని పంపులను పూర్తి చేస్తామన్నారు. ఒక పంపును ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగలుగుతున్నామని అన్నారు. మరో రెండు పంపులను 15 రోజుల్లోగా ఆన్ చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా రాజవరంలోని పంపింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత పదేళ్లుగా పెండింగ్లో ఉన్న దేవాదుల, ఉమ్మడి నల్గొండలోని ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే విధంగా సాగునీటి ప్రణాళిక రూపకల్పనతో తమ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. దేవాదుల ప్రాజెక్టు మోటార్ పంపులు ద్వారా నీటి విడుదల కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గడచిన 15 నెలలలో రైతుల పట్ల ఇందిరమ్మ ప్రభుత్వం ప్రేమ, అభిమానం ఎలా ఉందో ప్రత్యక్షంగా అనేక సందర్భాలలో మీరు గమనిస్తున్నారు అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ ప్రభుత్వం శ్రద్ధతో నెరవేరుస్తుందన్నారు. ఆనాడు దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. దేవాదుల మూడో దశకు సంబంధించి ప్రారంభించాలనుకున్నా మని, కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఆలస్యం అయిందన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన కొంత ఆలస్యమైనప్పటికీ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ శాఖ అధికారులతో పనులను పూర్తి చేయించే విధంగా టెక్నికల్ ఇబ్బందులు వచ్చిన వాటన్నింటినీ అధిగమించి ఈరోజు విజయవంతంగా నీటి పంపింగ్ను చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలూ, ముఖ్యంగా రైతుల పక్షపాతి అయిన ఇందిరమ్మ ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల మూడో పేజ్ పంప్ హౌస్ మోటార్ల ద్వారా రబీ సీజన్లో పంటలను కాపాడాలనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు, ఇంజనీర్లను సాగునీటిపారుదల శాఖ మంత్రి ఆదేశించి పనులన్నీ పూర్తి చేయగా మోటార్ ను ఆన్ చేయడం జరిగిందన్నారు. రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక చొరవ తీసుకున్న సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఉమ్మడి జిల్లా ప్రజలు, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సాగునీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.